బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పుర స్కరించుకొని శనివారం యశ్వంతాపూర్ లోని పార్టీ జిల్లా కార్యాలయంలో జన గామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి జెండా ను ఆవిష్కరించారు. ప్రత్యేక రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఏర్పడిన పార్టీ ప్రజల ఆకాం క్షను నెరవేర్చిన తీరు, ఉద్యమ నేత కేసీఆర్ పోరాటాన్ని పల్లా వివరించారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథ కాలను ఆయన తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూ ర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ రాజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, కౌన్సిలర్లు తాళ్ల సురేశ్‌రెడ్డి, బాల్దె కమ లమ్మ, స్వరూప, గుర్రం భూలక్ష్మి, మ హి ళా విభాగం పట్టణ అధ్యక్షురాలు పల్లవి, బీఆర్ఎస్ నాయకులు బాల్దె సిద్ధిలింగం, ఇర్రి రమణారెడ్డి, గాంధీనాయక్, బక్క నాగరాజు, గద్దల నర్సింగరావు, రావెల రవి, మసియొద్దీన్, యాదగిరిగౌడ్, శార ద, ఉడుగుల నర్సింహులు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్ పాషా, ఉల్లెంగుల సందీప్, తిప్పారపు విజయ్, ఆకునూరి వెంకన్న, ఎజాజ్, రామకృష్ణ పాల్గొన్నారు.

కేసీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయాలి

ఇప్పగూడెంలో మాట్లాడుతున్న మాచర్ల గణేశ్

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 27 : బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ ఆదివారం హనుమ కొండలో నిర్వహించే రోడ్‌షోను విజయ వంతం చేయాలని పార్టీ మండల అధ్య క్షుడు మాచర్ల గణేశ్ కోరారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులతో నిర్వహించిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పాలన లోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని గణేశ్ గుర్తు చేశారు. మాయమాటలతో అధికా రంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులు ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలేదని విమర్శించారు. ఇప్పగూడెం మాజీ సర్పంచ్ పరశురాములు, బీసీసెల్ మండ ల అధ్యక్షుడు ఎన్నకూస రాంనర్సయ్య, రత్నాకర్‌రెడ్డి, బొంకూరి మహేశ్, తాటి కొండ బాబు, మారపల్లి ప్రసా ద్, మంద రాకేశ్, మహేందర్, కో ఆప్షన్ సభ్యుడు మహి పాషా, మదార్ పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : పార్ల మెంట్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదివారం వరంగల్‌లో నిర్వహించే బస్సుయాత్ర, రోడ్‌షోను జయప్రదం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యా దవ్ పిలుపునిచ్చారు. శనివారం మండ లంలోని నిడిగొండ, ఫత్తేషాపురం, పడమ టిగూడెం, శ్రీమన్నారాయణపురం గ్రామా ల్లో బీఆర్ఎస్ బూత్ కమిటీల నియా మకం చేపట్టారు. కేసీఆర్ బస్సుయాత్రను జయప్రదం చేసేందుకు మండలంలోని ప్రతి గ్రామం నుంచి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని రమేశ్‌యాదవ్ కోరారు. క్లస్టర్ ఇన్‌చార్జి మండ్లపల్లి సునీ త-రాజు, నాయకులు బొంగు ఐలయ్య, సోషల్‌మీడియా ఇన్‌చార్జి జోగు శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి : నిడిగొండలో నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రైతు సమస్యలు పట్టని కాంగ్రెస్ సర్కారు

- బీఆర్ఎస్ పాలనలోనే పండుగలా వ్యవసాయం
- అవినీతి కాంగ్రెస్‌కు ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

అంకుషాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, చిత్రంలో భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్

రైతు శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పల్లా

తరిగొప్పుల, ఏప్రిల్ 27 : సాగునీరందక పంటలు ఎండిపోయి, తెచ్చిన అప్పులు చెల్లించలేక ఆత్మహత్య లకు పాల్పడుతున్న రైతుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. శనివారం మండలం లోని అంకుషాపూర్, సోలిపురం గ్రామాల్లో బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌తో కలిసి ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ మాయమాటలతో ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడంలేదన్నారు. సాగునీరం దక వేలాది ఎకరాల్లో వరి, ఇతర పంటలు ఎండిపోయి రైతులు అప్పులపాలయ్యారని ఆవేదన చెందారు. నేటికీ అనేక మంది రైతులకు పంట సాయం అందలేదని, రూ.2లక్షల రుణమాఫీ జరగలేదన్నారు. వ్యవసా యాన్ని పండుగలా మార్చిన ఉద్యమ నేత కేసీఆర్ చెరు వులు, కుంటలను గోదావరి జలాలతో నింపారని గుర్తు చేశారు. భూగర్భజలాలు పెరిగి సమృద్ధిగా పంటలు పండాయన్నారు. అబద్ధాల హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోగా పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మరోసారి ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు.

కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి.. ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం

కేసీఆర్ పాలనలో గొల్ల, కురుమలకు సబ్సిడీపై జీవాలు అందించారని, చేతివృత్తులను ఆదుకున్నారని బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ తెలి పారు. నాడు రైతులు ఇబ్బందులు ఎదుర్కోలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే సాగునీరందక, ధాన్యం కొనుగోళ్లు లేక అన్నదాతలు ఆందోళన చెందుతున్నా రని ఆవేదన చెందారు. రైతుల ఉసురు సీఎం రేవంత్‌రె డ్డికి తగులుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మాయ మాటలు చెప్పేందుకు వస్తున్న కాంగ్రెస్ నాయకులకు ఓటుతో గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపిం చాలని విజ్ఞప్తి చేశారు.

రైతు కుటుంబానికి పరామర్శ..

అప్పుల బాధతో సోలిపురంలో ఆత్మహత్య చేసు కున్న ముచ్చెంతల శ్రీనివాస్ కుటుంబాన్ని శనివారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ సాగునీరుందక, రూ.2 లక్షల పంట రుణ మాఫీ జరుగక అప్పుల బాధతో శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. ఇది సర్కారు వైఫల్యానికి నిద ర్శనమన్నారు. మృతుడి కుటుంబానికి తాము అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శ్రీనివాస్ కుమారుల చదువుకు సహకారం అంది స్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నగోని హరితాసుదర్శన్ గౌడ్, జడ్పీటీసీ ముద్దసాని పద్మజావెం కట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీలా సంజీవ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి, అధికార ప్రతి నిధి చిలువేరు లింగం, ఎంపీటీసీ భూ క్యా జూంలాల్, నాయకులు ప్రభుదాస్, రాజు, బుచ్చిరాజ్‌యాదవ్, భీమయ్య, రాజేశ్వర్‌గౌడ్, రామరాజు, అశోక్, రామ, శ్రీనివాస్, సుధీర్ పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : హనుమకొండలో నేడు బీఆర్ఎస్ అధి నేత కేసీఆర్ నిర్వహించే రోడ్‌షోను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎడవెల్లి కృష్ణారెడ్డి కోరారు. శనివారం ఫతేపూర్, కృష్ణాజిగూడెం, పల్లగుట్ట, గార్లగడ్డతండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కు మార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కోఆర్డినేటర్ జన గాం యాదగిరి, 4వ క్లస్టర్ ఇన్‌చార్జి మాలోత్ రమేశ్‌నా యక్, యూత్ నాయకులు కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి, చిల్పూరు మాజీ సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, రాజవరం మాజీ ఎంపీటీసీ ఎడ్ల శ్రీను, పల్లగుట్ట క్లస్టర్ ఇన్‌చార్జీలు చొక్కయ్య, బత్తిని శ్రీనివాస్, కృష్ణాజిగూడెం గ్రామ అధ్యక్షుడు మచ్చ మల్లేశ్, ఇన్‌చార్జి బాపురెడ్డి, ఫతేపూర్ గ్రామ అధ్యక్షుడు ఉమ్లానాయక్, గార్లగడ్డ తండా అధ్య క్షుడు మాలోత్ నవీన్‌నాయక్, నాగేందర్ పాల్గొన్నారు.

ఫతేపూర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎడవెల్లి కృష్ణారెడ్డి

ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలి

ఇటికాలపల్లిలో ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ విశాలాక్షి

బచ్చన్నపేట, ఏప్రిల్ 27 : వచ్చే నెల 5వ తేదీ లోపు మండలంలోని అన్ని గ్రామాల్లో ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలని తహసీల్దార్ విశాలాక్షి బీఎల్‌వోలకు సూచించారు. శనివారం మండలంలోని పలు గ్రామాలను ఆమె పర్య టించి ఓటర్ స్లిప్పుల పంపిణీని పర్యవేక్షిం చారు. మండలంలోని 47పోలింగ్ కేంద్రాల పరిధిలో 38,250 ఓటర్లు న్నారని విశాలాక్షి వెల్లడించారు. వేసవి నేపథ్యంలో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలన్నారు. పార్లమెంటు ఎన్నికలు పూర్తయ్యే వరకు బీఎల్‌వోలు అంకితభావంతో పని చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, పంచా యతీ కార్యదర్శి ప్రశాంత్ పాల్గొన్నారు.

దుర్గామాతకు ఘనంగా బోనాలు

బచ్చన్నపేట, ఏప్రిల్ 27 : మండలంలోని కట్కూర్‌లో దుర్గామాత వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం గ్రామస్తులంతా అమ్మ వారికి పూజలు చేయగా, సాయంత్రం వేళలో మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించారు. అంతకు ముందు ఎల్లమ్మ, పెద్దమ్మ, మాత మ్మకు బోనాలు చేశారు. శివసత్తుల పూనకాలతో ఆలయ ప్రాంగణం నందడిగా మారింది. ఎంపీపీ బావండ్ల నాగజ్యోతీకృష్ణంరాజు, మాజీ సర్పంచ్ ముశిని సునీతారాజుగౌడ్ ఆధ్వర్యంలో భక్తుల కోసం వసతులు కల్పించారు. అనంతరం అమ్మవారికి ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించారు. దుర్గామాత వేడుకలతో గ్రామంలో ఇంటింటా పండుగ వాతావరణం నెలకొంది.

పోచన్నపేటలో అభివృద్ధి పనుల పరిశీలన

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మంగీలాల్

బచ్చన్నపేట, ఏప్రిల్ 27 : మండలంలోని పోచన్నపేట అమ్మ ఆదర్శ పాఠశాల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పను లను ఇరిగేషన్ ఈఈ మంగీలాల్ శనివారం పరి శీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులు నాణ్య తతో ఉండాలన్నారు. సంప్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, దీనిపై సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని మంగీలాల్ కోరారు. ఆయన వెంట ఎంపీడీవో రఘు రామకృష్ణ, ఏఈ హన్మంతు, నోడల్ అధికారి మూర్తి ఉన్నారు.

లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం : ఎస్సై

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై నరేశ్

రఘునాథపల్లి ఏప్రిల్ 27: సమాజ సేవలో లయన్స్‌క్లబ్ చేపడుతున్న కార్యక్రమాలు అభినంద నీయమని ఎస్సై దూది మెట్ల నరేశ్ అన్నారు. శని వారం మండల కేంద్రంలో లయన్స్‌క్లబ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్సై ప్రారంభిం చారు. నరేశ్ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మండల కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంద న్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పండి శంకర్‌రెడ్డి, సభ్యులు గండ్ర శ్రీకాంత్, కందుల అనిల్‌కుమార్, ప్రదీప్‌కుమార్, కడారి శ్రీనివాస్, రాజు, మణిరాజ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యూత్ నాయకుడు వెంకట్ మృతి

వెంకట్(ఫైల్)

దేవరుప్పుల, ఏప్రిల్ 27 : బీఆర్ఎస్ యూత్ మండల నాయకుడు, నీర్మాల ఎంపీటీసీ మేడ కల్యాణి భర్త మేడ వెంకట్(35) గుండె పోటుతో మృతి చెందారు. శనివారం ఉదయం నుంచి అనా రోగ్యంతో ఉన్న వెంకట్‌కు సాయంత్రం గుండె నొప్పి రావడంతో వెంటనే జనగామ ఏరియా హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే మృతి చెంది నట్లు వైద్యులు నిర్ధారించారు. తెలంగాణ ఉద్యమకారుడిగా, బీఆర్ఎస్ నాయకుడిగా సేవలందించిన వెంకట్ మృతి పార్టీకి తీరని లోటని బీఆర్ ఎస్ నాయకులు తెలిపారు. మేడ కల్యాణి నీర్మాల ఎంపీటీసీగా ఉన్నారు. వీరికి కుమారుడు, కూతురు ఉన్నారు. వెంకట్ మృతి పార్టీకి తీరని లోటని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జడ్పీటీసీ పల్లా భార్గవి, ఎంపీపీ బస్వ సావిత్రి, వైస్ ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు తీగల దయాకర్, నాయకులు పల్లా సుందరరాం రెడ్డి పేర్కొన్నారు. మృతుడి కుటుంబానికి నాయకులు బస్వ మల్లేశ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, నీర్మాల సర్పంచ్ మలిపెద్ది శ్రీని వాస్‌రెడ్డి, నీర్మాల గ్రామ అధ్యక్షుడు మేడ విద్యాసాగర్, కొల్లూరు సోమయ్య, కుతాటి నర్సింహులు, ఇంటి మల్లారెడ్డి సంతాపం తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

బచ్చన్నపేట, ఏప్రిల్ 27 : రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని ఆలింపూర్-వీఎస్సార్‌నగర్ మధ్య శనివారం రాత్రి జరిగింది. ఎస్సై సతీశ్ తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రిభు వనగిరి జిల్లా యాసోజిగూడేనికి చెందిన నాలోజు వీరమణి(40), తిరు మలాచారి దంపతులు సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం లద్నూరులో జరుగుతున్న దుర్గమ్మ పండుగకు బైక్‌పై వెళ్తున్నారు. ఈ క్రమంలో ఆలిం పూర్-వీఎస్సార్.నగర్ మధ్య ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వీరమణి కిందపడి అక్కడికక్కడే మృతి చెందింది. భర్త తిరుమలాచారికి తీవ్ర గాయాలవడంతో 108 వాహ నంలో చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నర్మెట, ఏప్రిల్ 27 : మండలంలోని మచ్చుపహాడ్‌కు చెందిన బీఆర్ ఎస్ యూత్ నాయకుడు కొంపెల్లి రాజేశ్ తండ్రి కొంపెల్లి మైసయ్య(70) రెండురోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. సమాచారం తెలుసు కున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పెద్ది రాజిరెడ్డి మృతదేహాన్ని సంద ర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబసభ్యులకు రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామిని శివరాజ్, మాజీ ఉపసర్పంచ్ కొంపెల్లి రాజు, నాయకులు గుండేటి రాజశేఖర్, లింగాల వెంకటయ్య, బస్కుల రాజ్‌కుమార్, నాగపురి రాజు, గుండేటి చందర్, గొల్లపల్లి రాజు, అరిగెల సాయి, గజ్జెల్లి దిలీప్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండల కేంద్రానికి చెందిన ఎనుగుల కుమార్(40) రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, కుటుంబ సభ్యులను నర్మెట మాజీ సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి పరామర్శించారు. రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట ఆమెడపు గీతారెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఖాత పవన్‌కల్యాణ్, నాయకులు గడపురం శశిరథ్, ఎనుగుల రాజు, పులి సురేశ్, పులి నవీన్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

లింగాలఘనపురం, ఏప్రిల్ 27 : మండల కేంద్రానికి చెందిన పాత్రి కేయుడు గట్టగల్ల రవి తండ్రి గట్టగల్ల యాదగిరి(70) అనారోగ్యంతో శ నివారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న స్థానికులతోపాటు పాత్రికేయులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రెస్‌క్లబ్ ఉపా ధ్యక్షుడు గంగరబోయిన జానకీరాములు కార్యవర్గసభ్యులు బర్ల శ్రీని వాస్, ఇటికల బాలకృష్ణ, రంజిత్‌కుమార్, జర్నలిస్టులు కస్తూరి వేణుగో పాల్‌రావు, చెన్నూరి మల్లేశం, జీ రాములు, యాదగిరి పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానలో అందుబాటులో వ్యాక్సిన్లు

చిన్నారికి వ్యాక్సిన్ ఇస్తున్న ఏఎన్ఎం ప్రేమలత

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 27 : చిన్నారులకు ఇచ్చే అన్ని రకాల వ్యాక్సిన్లు ప్రభుత్వాసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జనార్దన్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వాసుపత్రిలో అన్ని రకాల వ్యాక్సిన్లు ఉన్నాయని, వీటి కోసం ప్రైవేట్ దవాఖానలకు వెళ్లి అనవసరంగా డబ్బు వృథా చేయొద్దన్నారు. ప్రతి బుధవారం ప్రభుత్వాసుపత్రితోపాటు మండ లంలోని అన్ని సబ్ సెంటర్లలో, శనివారం సబ్ సెంటర్లతోపాటు అంగన్ వాడీ కేంద్రంలో చిన్నారులకు వ్యాక్సిన్ ఇస్తామన్నారు.

ఘనంగా ఉప్పల మల్లన్న జాతర

మల్లన్న ఆలయం వద్ద భక్తుల సందడి

దేవరుప్పుల, ఏప్రిల్ 27 : మండల కేంద్రం లోని భ్రమరాంబ మల్లి కార్జునస్వామి(ఉప్పుల మల్లన్న) జాతర కన్నుల పండువగా జరుగుతు న్నది. వేడుకల్లో భాగం గా శనివారం ఆలయం చుట్టూ బండ్లు తిరుగుడు కార్యక్రమం కొనసాగింది. స్వామివారిని అలం కరించి ప్రత్యేక వాహనంలో ఆలయ చుట్టూ తిప్పారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

శివపార్వతులను దర్శించుకున్న రాజయ్య

మండల కేంద్రంలో భ్రమరాంబ మల్లికార్జునస్వామి కల్యాణోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో శనివారం రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య స్వామివారిని దర్శించుకున్నారు. శుక్రవారం ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠ జరుగగా ఆయన పూజలు చేశారు. రాజయ్యకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాం, నాయకులు కాసారపు ధర్మా రెడ్డి, తోటకూరి పాండుకృష్ణ, రసూల్, జకీర్, రెడ్డిరాజుల రమేశ్, ఓడపల్లి రవీందర్, ఆకవరం రవీందర్‌రెడ్డి, దుద్దుల పరశురాములు, సత్తయ్య, బోనగిరి నర్సింహ, చంద్రమౌళి, నీలారపు వెంకన్న ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలి

రఘునాథపల్లి, ఏప్రిల్ 27: అంగన్‌వాడీ కేంద్రాలను గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్య దర్శి త్రివేణి అన్నారు. మండలంలోని కోమల్ల 1వ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఫ్రీస్కూల్ డే చేపట్టారు. విద్యాభ్యాసం పూర్తి చేసిన వారికి ప్రోగ్రెస్ కార్డులు అందించారు. త్రివేణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ బొల్ల పల్లి ప్రేమలత, ఆయా నర్ర లక్ష్మి పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : మండలంలోని కొత్తపెల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం స్కూల్‌డే నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రం ద్వారా చిన్నా రులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు ఐసీడీఎస్ సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో పల్లె డాక్టర్ కిరణ్‌కుమార్, ఏఎన్ఎం సువర్ణ, అంగన్‌వాడీ టీచర్లు ఇందిర, సరోజన, హెల్పర్లు స్వప్న, రేణుక, ఆశకార్యకర్తలు శ్రీదేవి, పద్మ పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడిని నివారించాలి

ఎంపీపీ చిట్ల జయశ్రీ

మండల సభలో మాట్లాడుతున్న ఎంపీపీ చిట్ల జయశ్రీ

లింగాలఘనపురం, ఏప్రిల్ 27 : మండలంలోని అన్ని గ్రామాల ప్రజ లకు తాగునీటి సమస్య రాకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎంపీపీ చిట్ల జయశ్రీ ఆదేశించారు. మండల కేం ద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశపు హాలులో శనివారం మండల సభ నిర్వహించారు. జయశ్రీ మాట్లాడుతూ ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టు కుని అధికారులు అందుబాటులో ఉండాల న్నారు. బీఆర్ఎస్ పాలనలో మిషన్‌భగీరథ పథకం పూర్తి చేయడంతో గ్రామాల్లో ఇంటిం టికీ గోదావరి జలాలు అందుతున్నాయని ఆమె వివరించారు. పలు గ్రామాల్లో తాగునీటి కోసం వేసిన బోరు బావులు ఎండిపోతున్న తరుణంలో అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూడాలని జయశ్రీ కోరారు. ప్రైవేట్ వ్యక్తుల బోరు బావులను లీజుకు తీసుకుని తాగునీటిని సరఫరా చేయాలని ఆమె ఆదేశిం చారు. సమావేశంలో ఎంపీడీవో జలేందర్‌రె డ్డి, ఎంపీవో మల్లికార్జున్, సూపరింటెండెంట్ సీతారాంనాయుడు, ఏపీఎం శంకరయ్య, శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీలు ఎర్ర యాదలక్ష్మి, బర్ల మాధవి, కేమిడి భిక్షపతి, ఏవో వెంకటే శ్వర్లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హంసమ్మ, పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, సీతారాంనాయక్, బొట్ల శంకర్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయని కాంగ్రెస్

బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్

అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న బూర నర్సయ్యగౌడ్

బచ్చన్నపేట, ఏప్రిల్ 27 : అసెంబ్లీ ఎన్నిక లకు ముందు ఆరు గ్యారెంటీల అమలు పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి వా టిని మరిచిపో యారని బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ విమర్శించారు. శని వారం మండలంలోని లింగంపల్లి, కొన్నె, బచ్చన్నపేట, కట్కూర్ గ్రామాల్లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్‌రెడ్డి, జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి బల్లా శ్రీని వాస్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ ప థకాలను ప్రజలకు వివరిం చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు దాటినా ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నా రు. పార్ల మెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి మోసం చేసేందుకు యత్నిస్తున్నందున ఓటు ద్వారా ప్రజలు గుణపాఠం చెప్పాలని కోరారు. అనంతరం కట్కూర్‌లో జరుగు తున్న దుర్గామాత వేడుకల్లో బూర నర్సయ్య గౌడ్ పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమ ర్పించి మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజా డి బీరప్ప, పీఏసీఎస్ డైరెక్టర్ బేజాడి సిద్ధు లు, నాయ కులు సద్ది సోమిరెడ్డి, బంగారు మహేశ్, సందీప్, సీతారాములు, పెండెం నగేశ్, కూరెల్ల వెంకట్‌రెడ్డి, కేశ య్య, చిరంజీవి, నర్సింహులు. దొంతుల చంద్రమౌళి, భరత్, రాంబాబు పాల్గొన్నారు.

పల్లగుట్టలో వైద్య శిబిరం

చిల్పూరు,ఏప్రిల్ 27 : మండలంలోని ప ల్లగుట్టలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వ హించారు. మెడికేర్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని చిల్పూరు ఆలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, బ్రదర్ జీడి జాన్, డాక్టర్ చిర్ర సుమన్ ప్రారం భించారు. శ్రీధర్‌రావు మాట్లాడుతూ మెడికేర్ హాస్పిటల్ అందిస్తున్న వైద్య సేవలను అభినం దించారు. రక్తదాతలకు సర్టిఫికెట్లు అందిం చారు. డాక్టర్లు రాము, సురేశ్, కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కొయ్యాడ శోభారాణి, కార్యదర్శి బాప